06112023-DIS-06_Layout 1 11/6/2023 4:13 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

అసలైన పాలకుడి లక్షణాలు

కనకదుర్గ దంటు
89772 43484

రాజకీయ రంగంలోకి అధికారం చెలాయించటానికి చాలామంది వస్తారు. వారిని నేతలనే ప్రజలు భావిస్తారు. అయితే అందులో చాలారకాల వారు ఉంటారు. పార్టీ స్థాపించిన ప్రతి వారూ అధినాయకుడవుతాడనే నిబంధన ఏమీ లేదు. రాజకీయ నిర్వీర్యులు, రాజకీయ పర్యాటకులు, రాజకీయ స్వలాభపరులు, రాజకీయ డ్రాపౌట్లు.. ఇలా రకరకాలుంటారు. కొందరు వడ్డించిన విస్తరిలా ఉన్న అధికార స్థానాన్ని ఆ నేతను తోసేసి ఆక్రమించేవారుంటారు. ఇంకొందరు 'మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండి' అని తమకు సామర్థ్యం లేకపోయినా రాజకీయాల నుంచి గౌరవప్రదంగా తప్పుకోకుండా వేళ్లాడుతూ ఉంటారు. వీరిలో చాలామంది ప్రత్యర్థి నాయకులను విమర్శించి, తిట్టి, శాపనార్థాలు పెట్టి గెలవాలనుకుంటారు. కానీ, ఎదుటివారిని చెడ్డవారన్నంతనే, మనం మంచివాళ్ళమవాలన్న నిబంధన ఏమీ లేదు కదా! అది ప్రజలకు బాగా అర్థమవుతుంది.

మరి మన దేశ పరిస్థితి విశ్లేషిస్తే... మంచి, ఆదర్శవంతమైన, ప్రజల క్షేమం, సంతోషం కోసం పనిచేసే నాగరిక రాజకీయ నాయకులు లేరా అని చూస్తే గంజాయి వనంలో తులసి మొక్కల లాగ పదిమంది కంటే తక్కువ మంది కనపడతారు. సంస్కారం, మేధ, ప్రజ్ఞ, తెలివి, విశాల భావాలు, సమర్థత, సహృదయతలతో విషపూరిత రాజకీయాల ప్రభావం లేకుండా, వారి ఆలోచనా స్థాయి, ప్రవర్తనా నియమాలు నిలుపుకొంటూ, కేవలం ప్రజా సంక్షేమం చూసే, ప్రజా సేవ చేసే రాజనీతిజ్ఞుల గురించి ఇక్కడ చెప్పుకోవటం అవసరం. ఎందుకంటే ఎన్నుకునే ప్రజలను మోసపూరిత విధానాలతో, నయవంచక మాటలతో ప్రభావితం చేసే నాయకులు రోజురోజుకు ఎక్కువవుతున్నారు కాబట్టి!

ఒక్క రైలు ప్రమాదంలో కొద్దిమంది మరణించారన్న ఆవేదనతో రైల్వేమంత్రిగా పదవిలో ఉన్న లాల్ బహుదూర్ శాస్త్రి తన పదవికి రిజైన్ చేశాడు. ఆ మహానుభావుడు ఎంత బీద స్థితి నుంచి పైకి వచ్చాడంటే, చదువుకొనే రోజుల్లో ప్రయాణానికి పైసలు లేక, నది ఈదుకొని అవతలి ఒడ్డుకు రోజూ వెళ్లేవాడు. అయినా ఆయనకు ఆ ఉన్నత స్థితి మీద మోహం లేదు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం, దేశ ప్రగతి తప్ప మరో విషయం ముఖ్యం కాదు!

నరేంద్ర మోదీ రైల్వేలను ప్రైవేటీకరణ తెచ్చిన తర్వాత సుమారు 20 రైలు ప్రమాదాలు ఈ తొమ్మిదేండ్లలో జరిగాయి. రెండు రోజుల పేపర్ వార్తలు తప్ప, ప్రధానమంత్రికి ఆ ప్రమాదాలలో తమవారిని పోగొట్టుకున్న వారి గురించి కానీ, క్షతగ్రాతుల గురించి కానీ పట్టించుకోకుండా, వందేభారత్ రైలుకు జెండా ఊపుతూ ఆనందపడుతున్నాడు. నిరంకుశుడైన ఇటలీ రాజు నీరో (37-68 ఎడి) తన సొంత తల్లిని, తన దర్బారులో కొందరిని, ఎందరో ప్రజలను చంపించడమే కాకుండా, ఒక ఘోర అగ్ని ప్రమాదంలో రోమ్ నగరం సుమారు వారం రోజులు తగలబడుతూ ఉంటే తాను వయోలిన్ వాయించుకుంటూ కూర్చున్నాడట, ఏమీ చేయకుండా! గతంలో జరిగిన గోద్రా ఘటన, ప్రస్తుతం జరుగుతున్న మణిపూర్ మారణహోమం గుర్తొస్తున్నాయా మీకు?

ఇక ఆదర్శ రాజనీతిజ్ఞుడు, శత్రువులు లేని అజాత శత్రువు, ప్రతిపక్షాలు కూడా పొగిడిన ఆదర్శ పురుషుడు అటల్ బిహారీ వాజపేయి. చక్కటి కవి, సున్నిత హృదయుడు, చమత్కార భాషణుడు, తప్పు చేసినవారిని తురుమగల సమర్థుడు. నిస్స్వార్థ సంస్కారి ఈయన. జయలలిత తన ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవటంతో ఒక్క ఓటుతో మెజారిటీ కోల్పోయినప్పుడు, ఏదైనా పార్టీలోంచి ఒక్క సభ్యుడిని ప్రభావితం చేసి మద్దతు సంపాదిద్దామని పార్టీ వారు చెప్పినా వినకుండా కేవలం 13 రోజులకు ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన సంస్కారి. ఏ పరిస్థితిలోనూ పదవి కోసం విలువలు వదలని మహోన్నత వ్యక్తిత్వం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి, ఈ రోజు దాకా వాజపేయి యూఎన్ఓలో ఇచ్చిన ప్రసంగం భారతదేశ నాయకుల ప్రసంగాల్లో ఉత్తమంగా పరిగణిస్తారు.

కార్గిల్ యుద్ధంతో శత్రు భయంకరుడు గానూ ఉంటాడు; పూల మీద, పిల్లల మీద కవిత్వమూ రాసే సున్నిత లాల్ బహదూర్ లాగా మేటి!

వాజపేయి గురించి మాట్లాడుకున్నప్పుడు ఆ గట్టు మీద ఉన్నవారు గుర్తురాక మానరు, ఎందుకంటే మన ఖర్మ కాలి వారు మన ప్రస్తుత పాలకులు. ఎన్నికల్లో తాము గెలిచి ప్రత్యర్థి పార్టీ కూడా చెప్పుకొనేటన్ని స్థానాలు సంపాదిస్తే, ఆ పార్టీలో స్థాయి తక్కువవారిని ఏరి కోట్లు పెట్టి కొనడం మామూలే. ఇంక తమ పార్టీ ఓడితే, గుంట కింద ఉన్న నక్కలాగా వేచిచూసి, గెలిచిన పార్టీలో చిచ్చుపెట్టి ప్రభుత్వాన్ని పడగొట్టడం. ఇవి మనం 2014 నుంచీ చూస్తున్న ధారావాహికలే! మరి అదే పార్టీలో ఉండిన వాజపేయి ఎక్కడ? ఈ కొనుగోళ్లు చేసే ఈ గుజరాతీ వ్యాపారస్తులెక్కడ? ఇది రాజకీయమా? వీరు చేస్తున్నది పరిపాలనా?

ఇక ప్రస్తుత రాజకీయ చిత్రంలో ప్రజల కోసం పద్నాలుగేండ్ల సుదీర్ఘ ఉద్యమం నడిపి, అంతులేని, అవమానాలు, ఆటుపోట్లను ఎదుర్కొని, ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయాలు సాధించినా, శాస్త్రి లాగా, వాజపేయి లాగ తన పదవికి ఎన్నోసార్లు రాజీనామా చేసిన కేసీఆర్ ఈ సమర్థ రాజకీయ నాయకుల కోవలోకి వస్తారు. చావుకు సిద్ధపడి ఆమరణ దీక్ష చేసి విజయం సాధించారు. 2009లో ప్రకటించినప్పుడు రాష్ట్రం ఏర్పడకపోయినా, ఆ ప్రకటన 2014 ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి బంధనమై కూర్చుంది. దానివల్లనే రాష్ట్ర ఏర్పాటు చేయవలసి వచ్చింది. అంటే రాష్ట్రాన్ని దయతో, జాలితోనే, ప్రేమతోనో కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ ప్రసాదించలేదు. తెలంగాణలో ఓట్లు కాదు కదా, గుక్కెడు మంచినీళ్లు కూడా పుట్టవని భయపడి రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన తప్పిదాల ఫలితం తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రాల్లోనూ అనుభవించింది.

> 'జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డినైడ్' అని దశాబ్దాలు తెలంగాణ ఇవ్వకుండా ఇక్కడి ప్రజలను ఇక్కట్లకు గురిచేసి, వందలాది మంది యువత ప్రాణత్యాగాలకు కారణమైన ఈ దుర్మార్గులు అమరవీరుల స్థూపం దగ్గర నుంచుంటే వారి పాపాలు ప్రక్షాళన అవుతాయా? పోయిన ప్రాణాలు తిరిగివస్తాయా? తెలంగాణ నిధుల నష్టం పూడ్చబడుతుందా?

ఇక లాల్‌బహదూర్ శాస్త్రి అకాల (అనుమానాస్పద) మరణంతో ఈ దేశాన్ని పూర్తిగా ప్రగతిలోకి తీసుకువెళ్లటానికి సమయం లేకపోయింది. అలాగే వాజపేయి సరైన సమయంలో ప్రధానమంత్రి అయి ఒక 20 ఏండ్లు పరిపాలిస్తే దేశం చాలా బాగుండేది. కానీ వారి దృష్టికి లేని అవకాశం తెలంగాణ ప్రజల అదృష్టం వల్ల కేసీఆర్‌కు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ మోసాలు, ఆంధ్రా వారి ఆగడాలు తట్టుకొని నిలబడే సమర్థత ఉండి, అప్పటి క్లిష్ట పరిస్థితి గమనించి తానే రాష్ట్ర పాలనాపగ్గాలు పట్టుకున్న కేసీఆర్ విజయాలు వర్ణించాలంటే పుంఖానుపుంఖాలు రాయాలి. వాటిని ఇక్కడ పేర్కొనటం లేదు. కానీ, ఏ వర్గాలకు న్యాయమైందో వివరించవచ్చు. ప్రజలకు శాంతిభద్రతలు, ప్రత్యేకంగా మహిళల భద్రత, స్త్రీల ప్రసూతి, ఆరోగ్యకరమైన భోజనం క్షేమకరమైన చికిత్స, వైద్యం, ప్రైవేటు పాఠశాలల స్థాయిలో గురుకులాలు, జిల్లాలలో బాలికల డిగ్రీ విద్యాలయాలు, వివాహానికి సహాయం వంటివి విపత్కర పరిస్థితిలో జాగ్రత్తలు, తాత్కాలిక ఉద్యోగులు శాశ్వత ఉద్యోగులవ్వటం, అందరి జీతాల పెంపు, ఇవన్నీ ఒక్క ఎత్తయితే, రైతు సంక్షేమం, పల్లెల ప్రగతి ఇంకొక వైపు ఉంటాయి. ఇది చెయ్యటంతో గొరైలు, చేపల పెంపకం, ఇంకా చాలా వృత్తులు బాగుపడ్డాయి. ఇక ఇప్పటిదాకా ఎవరూ పట్టించుకోని వర్గాలకు దళితబంధు, బీసీ బంధు, ఆరోగ్యబీమా, ఇతర విధాలలో పింఛన్ వంటి సహాయం– ఈ విధంగా అందరినీ ఆదుకుంటున్న మానవీయ, సమర్థ నాయకుడు కేసీఆర్. ఒక పని విజయాన్ని ఫలితాలు నిర్ణయిస్తాయి. ఎవరికి వారు మన నాయకుడు చెప్పినట్టు ప్రశాంతంగా ఆలోచించుకుంటే 2014 ముందు, 2023లో తెలంగాణ చిత్రాన్ని గుర్తుతెచ్చుకోవాలి. కళ్లున్న కబోదులు ఏం మాట్లాడినా పట్టించుకోవద్దు. సరిగా ఆలోచించి మీ ప్రగతి కోసం, మీ వారసుల ప్రగతి కోసం ఓటెయ్యాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి.

మూడోసారి తెలంగాణ చైతన్యానిదే విజయం

మరం భిక్షపతి
95424 23242

తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర అవతరణ తర్వాత రెండు మార్లు అధికారం చేజిక్కించుకున్న బీఆర్ఎస్‌ను ఓడించటం కోసం రాష్ట్రంలోని విపక్ష శక్తులన్నీ ఏకమవుతున్నాయి. ఆ క్రమంలో జరుగుతున్న పునరేకీకరణను కేవలం రాజకీయంగా చూడటం అవగాహనా రాహిత్యమే కాదు, అవివేకం కూడా.

తాజా ఎన్నికల నేపథ్యంలో ఈ మధ్య కొంతమంది రాస్తున్న రాతలు, చేస్తున్న రాజకీయ విశ్లేషణలు చూస్తే ఆశ్చర్యం వేస్తున్నది. ఎన్నికలన్న తర్వాత పార్టీల ఏకీకరణ, పునరేకీకరణ కూడా సహజమే అన్నట్టుగా మాట్లాడుతున్నారు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత అనేది సహజమన్నట్టుగా మాట్లాడటం కూడా సహేతుకమైనది కాదు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చనప్పుడు మాత్రమే వ్యతిరేకత అన్నదానికి తావుంటుంది. ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు అమలు చేయనప్పుడు అధికార పక్షంపై వ్యతిరేకత ఏర్పడటం సహజం. కానీ బీఆర్ఎస్ విషయం దీనికి పూర్తి భిన్నమైన స్థితి.

సీమాంధ్ర వలస పాలన వివక్ష అణచివేతల్లోంచి తెలంగాణను విముక్తి చేసే క్రమంలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు పోరాడారు. ఉద్యమ పార్టీగా నాడు టీఆర్ఎస్ రాష్ట్ర అవతరణ తర్వాత నీళ్లు, నిధులు, నియామకాల కోసం నిబద్ధతతో కృషిచేసింది, చేస్తున్నది. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కరువు కాటకాలకు నెలవుగా మారిన తెలంగాణను సస్యశ్యామలంగా మార్చింది. కోటి ఎకరాలకు సాగునీరు అందించటం ద్వారా తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా మార్చింది. పంజాబ్, హర్యానా కన్నా ఎక్కువ వరి ఉత్పత్తి సాధించి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి పథకాలతో గ్రామీణ ప్రజల జీవనంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. ఇక ఉద్యోగ నియామకాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం వెచ్చిస్తున్న నిధుల గురించి ఎంతైనా చెప్పుకోవచ్చు. వృద్ధాప్య పింఛన్లు, ఆసరా పథకం మొదలు కల్యాణ లక్ష్మి, రైతు బంధు దాకా అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేవిగా ఉన్నాయి, పెంచాయి కూడా. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ పల్లె సీమలన్నీ సుఖ శాంతులతో ధాన్యపు రాసులతో అలరారుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అధికార పక్షంపై ఎవరికైనా ఎందుకు వ్యతిరేకత ఉండాలో తెలంగాణ అస్తిత్వ పార్టీని విమర్శిస్తున్న మేధావులు చెప్పాలి.

ఇక రాజకీయ కూటముల గురించి చూస్తే... వాటి ఏకీకరణలకు, స్నేహ హస్తాలకు ఏ సూత్రబద్ధత ఉండటం లేదు. ఐక్యతకు సిద్ధాంతాలు పునాది కావటం లేదు. ఆయా వ్యక్తుల, పార్టీల రాజకీయ నేపథ్యం, ఆచరణ ప్రామాణికం అవటం లేదు. ఈ నేపథ్యం లోనే..వామపక్షాలు కూడా నాకెంత, నీ కెంత అన్న ధోరణిలోకి దిగజారిపోవటం పెద్ద విషాదం. కాంగ్రెస్ పంచన చేరి సీట్ల పంపకాల విషయంలో కాంగ్రెస్‌తో పెనుగులాడుతున్నాయి.

మరో వైపు తాజా ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ ఏకమవుతున్నాయి. సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ విషం గక్కుతున్న మోదీ అడుగు జాడల్లో రాష్ట్ర బీజేపీ నడుస్తున్నది. తెలంగాణ ఏర్పడినప్పుడు నిరసనగా రెండుపూటలు తిండి మానేశానని చెప్పుకున్న పవన్ కళ్యాణ్‌తో బీజేపీ ఎన్నికల్లో జతకడుతున్నది. మరో వైపు తెలంగాణకు ఆగర్భ శత్రువుగా ప్రకటించుకొని తన ప్రాణం ఉండగా తెలంగాణ ఏర్పాటు కానీయనని ప్రకటించుకొన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల బీఆర్ఎస్‌ను ఓడించటమే లక్ష్యంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అంటే... తెలంగాణ వ్యతిరేకులు, ద్రోహులంతా ఒక్కటవుతున్నారన్నమాట!

ఈ దుష్ట పన్నాగాన్ని తెలంగాణ ప్రజలు పసిగట్టి ఓడించాలి. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛగా అస్తిత్వ చైతన్యంతో ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని అందిస్తున్న బీఆర్ఎస్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించి తెలంగాణ చైతన్యాన్ని చాటాల్సిన చారిత్రక సందర్భం ఇది. ఈ ఎరుకతో తెలంగాణ ప్రజలు వ్యవహరించాలి. తమ ఓటుతో తెలంగాణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పాలి.

గంటమో చేతిలోది ముల్లుగఱ్ఱయియె?
నిల్కడ ఇంటిలోననో పంటపాలానో?
చేయునది పద్యమో సేద్యమో?
మంచమందు గూర్చుంటివో మంచయందో?
కవివో గడిదేరిన కర్షకుండవో?
రెంటికి చాలియుంటివి సరే కలమా హలమా
ప్రియంబగున్!

ఓ వైపు సాధారణ రైతులా సేద్యం చేసుకుంటూనే.. మరోవైపు తెలుగు వరిమడిలో అక్షర సేద్యాన్ని చేసి విష్ణు కథలను పండించాడు బమ్మెర పోతన. 'సత్కవుల్ హాలికులైననేమి?' అని గర్వంగా చాటాడు. అయనను ఓ కవి అత్యంత ప్రేమాభిమానాలతో 'అయ్యా పోతనా.. నువ్వు కవివా.. కర్షకుడివా? మీకు పద్య మిష్టమా లేక సేద్యమా? అని ఓ పద్యం ద్వారా పై విధంగా ప్రశ్నించాడు. ఈ పద్యం ఇప్పుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సైతం సరిపోలుతుంది. స్వతహాగా కర్షకుడైన కేసీఆర్, రైతుల కష్టాలను కడతేర్చేందుకు 'నాయకుడై' బయలుదేరి నాలుగు కోట్ల ప్రజలు కలులుగన్న తెలంగాణను చావుకెదురేగి సాధించి తెచ్చారు.

కలమూ ప్రియమే.. హలమూ ప్రియమే..

రమేశ్ కనపర్తి
99498 58108

'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదంతో సాకారమైన స్వరాష్ట్రంలో పాలనా పగ్గాలు చేపట్టి ఆ నినాదాన్ని సాకారం చేశారు సీఎం కేసీఆర్. దుక్కి దున్నింది మొదలు పంటను అమ్ముకునేదాకా ఓ రైతు పడే బాధలను కండ్లరా చూశారాయన. వాటిని పోగొట్టేందుకు పుష్కలంగా కరెంటు, సాగునీటి వసతిని అందుబాటులోకి తెచ్చి, పెట్టుబడి సాయం, పంట కొనుగోలుకు ఏర్పాట్లు చేశారు. ఎరువులు, పురుగుమందులకు గోస లేకుండా చేశారు. దేశానికే వెన్నెముకలా నిలిచే కర్షకుడు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు వెన్నుదన్నై నిలిచారు. ఏకారణం చేతనైనా రైతు చనిపోతే అతడి కుటుం బానికి బీమాతో ధీమానిచ్చారు.

సామాజిక రుగ్మతలకు అక్షర రూపమిచ్చి చైతన్యం రగిలించే వాడే కవి. అలాంటి కవి హృదయం ఉన్నవాడు కేసీఆర్.. ఉమ్మడి పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని.. వివక్షను వెలికితీసి.. ఉద్యమంలో ప్రజలను చైతన్యం చేసేందుకు స్వయంగా కేసీఆర్ పాటలు కూడా రాశారు. 'ఎనకముందు చూసుడేంది రాజన్న ఓ రాజన్న'.. 'గారడి చేస్తుండ్రు.. గడబిడ చేస్తుండ్రు' పాటల ద్వారా ఉద్యమానికి ఊపిరులూదారు. సాహితీ పిపాస ఉన్న కేసీఆర్ ఉపన్యాసం కూడా ఎంతో ప్రాసతో కూడుకున్నదై వినసొంపైన అచ్చమైన తెలంగాణ పదాలతో ఉంటుంది.

క్షేత్రంలో దుక్కి దున్నింది మొదలు పంట చేతికొచ్చేదాకా అన్నదాత ఎంతో ప్రణాళికతో 'కృషి' చేస్తాడు. మొక్క మొలిచింది మొదలు మానై దిగుబడులను ఇచ్చే దాకా కంటికి రెప్పలా కాపాడుకుంటాడు. ఏ చిన్న పీడ వచ్చినా అల్లాడి పోయి.. దాన్ని వదిలించే దాకా విశ్రమించడు. స్వయంగా శాస్త్రవేత్త అయిన రైతు, తన పొలంలోనే ఎన్నో ప్రయోగాలు చేసి సత్ఫలితాలు పొందుతాడు. అచ్చం ఇలానే ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అనే క్షేత్రంలో ఓ కర్షకుడిలా పాలనా సేద్యం చేస్తున్నారు. తీరొక్క పంటలైన అన్ని వర్గాల ప్రజల బాగుకోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. పేదలు, అభాగ్యులను ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించేందుకు పింఛన్లు, బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, దళితబంధు, బీసీ బందులాంటి స్కీములు అందిస్తున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి సర్కారు బడులను బాగు చేశారు. గురుకులాలతో చదువులకు భరోసానిచ్చారు. ఇటు ఇంజినీరింగ్, అటు మెడికల్ కాలేజీలు పెట్టి పేద పిల్లల ఉన్నత చదువులకు ఢోకా లేకుండా చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి భావి భారత పౌరులకు బంగారు బాటలు వేశారు. అవును కేసీఆర్ స్వతహాగా కర్షకుడు, కవి, ఆయన చేసేది పాలనా సేద్యం.. ఆయనకు కలమూ ప్రియమే.. హలమూ ప్రియమే.. పాలనా దండ మూ అలంకార ప్రాయమే.. మరో పోతన మన కేసీఆర్ అంటే..!

రాష్ట్రానికి కేసీఆరే రక్ష

రచ్చ దినేష్
89787 40475

తెలంగాణకు శ్రీరామరక్ష ఎవరంటే అదొక్క కేసీఆర్ మాత్రమే. గుండె మీద చేయి వేసుకొని చెప్పమంటే విపక్షాలు సైతం ఇదే మాట చెప్తాయి. కానీ, వాళ్లకు రాజకీయాలు కావాలె కదా? ఎట్లనన్న జేసి తెలంగాణలో అధికారంలోకి రావాలె కదా? ఈ కారణం చేత కేసీఆర్ ఎంత మంచి పనిచేసినా సరే వాళ్లు చేయలేదనే అంటారు. అందుకు వాళ్లను పెద్దగా తప్పుబట్టాల్సిన అవసరం లేదు.

ఏరోటికాడ ఆ పాట పాడకపోతే వాళ్లకు బతుకు దెరువులేదు. వాళ్ల ఉనికి కోసం చేసే పోరాటంలో ఇలాంటి ప్రయత్నాలు చాలానే చేస్తారు. ఇక కొంతమంది తిట్టేటోళ్లుంటారు. కేసీఆర్ మాటల్లో చెప్పాలంటే 'తిట్టేటోడు తిడ్తనే ఉంటడు. కోపుల చాయి వోశ్తే.. సాసరేది, నేను ఏడ్డోని లెక్క కనిపిస్తున్ననా? నా ఖాందాన్ తక్కువనా?' అంటాడు. అంటే మంచి చేసినా తిట్టుడే, చెడు చేసినా తిట్టుడే. ఇదే వాళ్లపని. ఇలాంటోళ్లను సాధారణంగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ, ఎన్నికలప్పుడు మాత్రం కచ్చితంగా పట్టించుకోవాల్సిందే. వాళ్ల కుట్రలను అర్థం చేసుకోవాల్సిందే. లేదంటే వాళ్ల బాధ, వాళ్ల స్వార్థమే మొత్తం ప్రజల సమస్య అన్నట్టుగా చూపించే ప్రయత్నం చేస్తుంటారు. దీన్ని తిప్పి కొట్టాలంటే పెద్దగా చేయాల్సిన పనేమీ లేదు. అసలు తెలంగాణ ఉద్యమం మొదలైన నాటినుంచి రాష్ట్ర ఏర్పాటు, పునర్నిర్మాణంలో ఎవరి పాత్ర ఏమిటన్నది నిశితంగా గమనిస్తే చాలు ఎవరి వైపు ఉండాలన్నది ఉత్తగనే తెలిసిపోతది.

నిజానికి తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. ఏ సందర్భంలో ఎటువైపుండాలో వారికి తెలిసినంతగా మరెవరికీ తెలియదు. ఇందుకు ఎన్నో ఉదాహరణలున్నాయి. తెలంగాణ ఉద్యమం గానీ, తెలంగాణ పునర్నిర్మాణానికి సంబంధించిన అంశంలో గానీ ప్రజలెప్పుడైనా కేసీఆర్‌నే నమ్మారు. ఒక్క కేసీఆర్ మాత్రమే తెలంగాణను కాపాడగలడని భావించారు. ఈ విషయం బీఆర్ఎస్ శ్రేణుల కంటే కూడా కాంగ్రెస్, బీజేపీలో ఉన్న నాయకులకే ఎక్కువగా తెలుసు. కానీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుంటారు. ప్రజలను కన్ఫ్యూజన్‌కు గురిచేసే ప్రయత్నం చేస్తుంటారు. వాళ్ల ప్రయత్నాలకు కొన్ని బాకాలూదే బ్యాచ్‌లుంటాయి. ఇదిగో పులి అంటే అదిగో తోక అంటూ కోరస్ అందుకుంటాయి. కేసీఆర్ పని అయిపోయిందని ప్రచారం చేస్తుంటే వాళ్ల కదో రకమైన పైశాచికానందం. అలాంటివాళ్లు ఎన్నికల సమయంలో వారి వికృతాన్ని పోటీ పడి ప్రదర్శిస్తుంటారు. ఉద్యమ సమయంలో ఆంధ్రా నాయకులు ఈ ప్రయత్నం చేయగా.. ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎత్తుకున్నారు.

> విపక్షాల ప్రచార స్థాయి ఎట్లా ఉంటదంటే కేసీఆర్ కొంచెం కూడా దల్గా మాట్లాడొద్దు. పంచ్‌లు తగ్గించొద్దు. ప్రతిపక్షాలపై కొంచెం కూడా కనికరం చూపించొద్దు. అలా చేసిండంటే చాలు. వాళ్లకు కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్టే. చూశారా కేసీఆర్ మాటల్లో పస తగ్గింది. చూశారా కేసీఆర్ గతంలో వలె మాట్లాడుతలేడు. బీఆర్ఎస్ ఓడిపోతది అనటానికి ఇంతకంటే ఉదాహరణ ఏమీ కావాలంటూ ఎడ్డిరాగం ఎత్తుకుంటారు.

'నన్ను ఓడిస్తే పోయిదేమీ లేదు, రెస్ట్ తీసుకుంటా' అని ఇటీవల కేసీఆర్ అన్నారు. దానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు షురూ చేసిన ప్రచారం చూశాక వాళ్లు ఇంత దయనీయ స్థితిలో ఉన్నారా అని జాలేసింది. ప్రజల మీద తనకున్నా ప్రేమ, చనువు కారణంగా కేసీఆర్ ఆ మాటన్నారన్న సోయి కూడా వాళ్లకు లేదు. 2018 ఎన్నికల్లో సైతం కేసీఆర్ ఇదే మాట అన్నారు. కానీ ప్రజలు రెస్ట్ ఇచ్చింది కాంగ్రెస్, బీజేపీలకు. అయినా బుద్ధి రాక పోతే ఎవ్వరు మాత్రం ఏం చేయగలరు?

తెలంగాణ సాధన క్రమంలో గండర గండరులను ఎదుర్కొన్నారు కేసీఆర్. ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో ఆయనకు పూర్తిగా తెలుసు. తన వ్యూహాల ముందు ఇప్పుడున్న కాంగ్రెస్, బీజేపీ జాతీయ నాయకులు కూడా పిచ్చుకల వంటివాళ్లు. వాళ్లకు కేసీఆర్ ఇప్పటికీ అర్థం కావటం లేదు. తానే పని చేసిన ప్రతిపక్షాలను దానిచుట్టే తిప్పుతూ తన గేమ్ తాను ఆడుతుంటడు. కాంగ్రెస్, బీజేపీ నేతలు మాత్రం కేసీఆర్ గేమ్‌లో చిక్కుకొని అసలు ఆటంతా తామే ఆడుతున్నామనే భ్రమలో ఉంటారు. ఇప్పటిదాకా ప్రచారంలో వాళ్లు చూసింది సాధారణ కేసీఆర్‌ను మాత్రమే. తన విశ్వరూపం వేరే ఉంటది. తెలంగాణకు అన్యాయం జరుగుతుంది, అది నక్కలు, తోడేళ్ల పాలవుతుందంటే మాత్రం కేసీఆర్ ఉగ్రనరసింహుడవుతాడు. గర్జించి మరీ తెలంగాణను కాపాడుకుంటాడు.

ఉగ్ర కేసీఆర్ గురించి తెలిసినప్పటికీ ఇటీవల కొన్ని నక్కలు, తోడేళ్లు జిత్తులమారి వేషాలు వేస్తూనే ఉన్నాయి. కేసీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేయాలని కపట నాటకాలాడుతూనే ఉన్నాయి. తప్పుడు ప్రచారాలతో ఏదో జరిగిపోతుందని ఆగం చేసే ప్రయత్నం నిర్విరామంగా చేస్తూనే ఉన్నాయి. ఆ కుట్రలను కేసీఆర్ అందరికన్నా ముందే పసిగట్టిండు. అందుకే తెలంగాణ ప్రజలను తస్మాత్ జాగ్రత్త అంటూ అలర్ట్ చేస్తున్నాడు. 24 ఏండ్లుగా కేసీఆర్ ఏందో.. ఇప్పుడున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులేందో గుర్తుచేస్తున్నాడు. సాధారణంగా ఎన్నికల సమయంలో ప్రజలు కాస్త గందరగోళానికి గురవ్వటం మామూలే. అట్ల ఆగం చేసి గెలిచిపోదమని మాత్రమే ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయి. వాటి నుంచి బయటపడాలంటే ఎవ్వరో ఏదో చేయాల్సిన పనేం లేదు. కేసీఆర్ చెప్పినట్లు 24 ఏండ్లు వెనక్కి తిరిగి చూసుకుంటే చాలు.

వాస్తవానికి కేసీఆర్ నాయకత్వ సామర్థ్యం మీద తెలంగాణ ప్రజలకు అపారమైన నమ్మకం ఉన్నది. స్వయంగా కేసీఆరే ఓడించమని కోరినా సరే ప్రజలు అందుకు అంగీకరించరు. ఎందుకంటే తెలంగాణలో ఇంచు, ఇంచు తెలిసిన వ్యక్తి ఆయన. ఏ వర్గానికి ఏం చేయాలన్నది ఆయన మైండ్‌లో ఎప్పుడో బ్లూ ప్రింట్ వేసుకున్నారు. తెలంగాణ రథసారథిగా ఆ దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నారు కూడా. ఆ ఫలితమే వ్యవసాయం, పారిశ్రామిక, సేవారంగాల్లో తెలంగాణ టాప్. తెచ్చుకున్న తెలంగాణను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నదే కేసీఆర్. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించరేమోనని ప్రతిపక్షాలు కొంత ఆశ పెట్టుకున్నాయి. ఇక్కడే వాళ్ల లెక్కలన్నీ గతి తప్పుతున్నాయి. తెలంగాణ ప్రజలు తమకు నష్టం చేసిన వాళ్లను క్షమిస్తారు. కానీ, మంచిచ